నిన్ను పనిలో చేర్చుకునేలాగ వారిలో సంప్రదించి నచ్చచెప్ప గలను. సరా?" అన్నాడు రవి.

"అవుతే, ఇక్కడ లాభం లేదంటారా?"

"నీ మనస్సు ఇంకా కుదుటపడలేదు. ఓ వారంపాటు, ఎక్కడికన్నా వెళ్ళి విశ్రాంతి తీసుకునిరా..."

"మాకు వొకటే విశ్రాంతి— చచ్చాక. డబ్బున్న వారికి సాధ్యంగాని, మాకెట్లా వీలవుతాయండీ, అల్లా షికా రెళ్ళి విశ్రాంతి తీసుకోడాలు!"

నవ్వుతున్నాడు రవి.

"నువ్వు ఊఁ అంటె ఆ ఏర్పాట్లన్నీ నే చేస్తాను. సరేనా? నేను చెయ్యడం ఇష్టంలేకపోతే, గంగాధరంగారే, నీకా సదుపాయం కల్పించే ఏర్పాటు చెయ్యనా...?"

ధనంజయం కోపంతో వెళ్ళిపొయ్యాడు. లక్ష్మీకాంతం సలహాపైన, నరసయ్య దగ్గరకెళ్ళి ఉద్యోగం అడిగాడు. నర సయ్య డబ్బున్న ఆసామీ. ఆయనకి ఈ రెండు కంపెనీలలో భాగముంది. పాతకాలపు మనిషి. వయస్సు దగ్గర దగ్గర అరవై. వ్యవహారమంతా తమ్ముడు చూస్తూ వుంటాడు. నర సయ్య చదువుకున్నవాడు కాడు.

"ఏమంటాడు ప్రకాశం?"

"పెట్టుకోనన్నాడు. అది వీలుకాదంట. క్షమాపణ చెప్పి, గంగాధరం దగ్గర కెళ్ళమన్నాడు."

"తీరిపోతుందిగా. అట్లా చెయ్యి. నాకు రెండూ వొకటె".

"మరి మాధవిని ఎల్లా వేసుకున్నాడండి?"

నరసయ్య నవ్వుతూ మీసాల నడుమ పళ్ళు ప్రదర్శించాడు

"మాధవి ఆడదిగా!"

"అదే అంటాడు మా లక్ష్మీకాంతం. మీరెట్లా ఒప్పుకున్నారండి? ఆమెకి చేసిన సాయం నాకు చెయ్యకూడదాండి, పిల్లలు గలవాణ్ణి."

"ఏమయ్యో చెప్పాడు. పిల్ల బాగుంటుంది. టైపుకూడా బాగానే చేస్తుంది. చురుకైందేనంటారు. ఇంతకీ, ఎందులోనైతే, క్షమాపణ నాకుచెప్పావు - దాన్లో అంటాను. గంగాధరం దగ్గరకే పో."

"మీరూ అంతేనా?"

నరసయ్య బిగ్గరగా నవ్వేశాడు. ధనంజయం మళ్ళా గంగాధరం కంపెనీలోనే చేరాడు. మానేసిన రోజులకి జీతం ఇవ్వనని పేచీ పెట్టాడు గంగాధరం. నలుగురూ నచ్చజెప్పాక సరేనన్నాడు.

నెల గడిచాక, రవిప్రకాశంని కలవరంపెట్టే సంఘటన ఒకటి జరిగింది. గంగాధరం బొంబాయి పనిమీద వెడుతుంటె కంపెనీకి కొన్ని సరుకులు కావల్సివచ్చి, మార్కెట్‌ధర అందుబాటులోవుంటె, వాటిని తన తరఫున కొని పంపించే ఏర్పాటు చెయ్యవల్సిందిగా కోరాడు రవిప్రకాశం. గంగాధరం, ఆ సరుకు కొని పంపించాడు. కాని ఒక చిత్రం జరిగింది. మార్కెట్ ధర—కిలోగ్రామ్ ఒక రూపాయుంటే, రెండు

భారతదేశంలో వక భాగం కాశ్మీర్. క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంలో కాశ్మీరులో అశోకుడు బౌద్ధాన్ని నెలకొల్పాడు. ఎన్నో యుగాలుగా హిందూ, బౌద్ధ సాంప్రదాయాలు వర్ధిల్లాయి. ఎనిమిదవ శతాబ్దంలో లలితాదిత్య చక్రవర్తి మార్తాండ ఆలయాన్ని కట్టించాడు. పదిహేనువందల ఎనభైఆరులో కాశ్మీరాన్ని జయించాడు అక్బర్ చక్రవర్తి. మొఘల్ చక్రవర్తులు, జహాంగీర్, షాజహాన్‌లు, డాల్ సరస్సుచుట్టూ ఎన్నో ఉద్యానవనాలు నిర్మించారు. నీ చివరికోర్కె ఏమిటి? అని జహాంగీర్‌ని అంతిమ ఘడియల్లో అడిగినప్పుడు "నాక్కావల్సింది కాశ్మీరమే, ఇంకేమీ అక్కర్లేదు." అన్నాడుట.

కాశ్మీర్ ప్రచార శాఖవారు ప్రచురించిన పుస్తకాలలో కాశ్మీరును గురించిన యీ వివరాలు చదువుకున్నాడు రవిప్రకాశం. వెయ్యి అడుగుల ఎత్తయిన శంకరాచార్యుని కొండ ఎక్కాడు. ఇక్కడ శివాలయముంది. అశోకుని కుమారుడు జాలకుడు కట్టించాడు. శిథిలమైన దానిని లలితాదిత్యుడు బాగుచేయించాడు. దూరంగా మరొక కొండ హరిపర్వతం. ఈ రెంటినీ చుట్టుకొంటూ ప్రవహిస్తుంది జీలంనది. దానిపైన తొమ్మిదివంతెనలు. ఇంకా దూరంగా మొఘల్ ఉద్యానవనాలు, డాల్ సరస్సుపై తేలియాడే తోటలు.

ఒకరోజు పహల్‌గామ్‌లో గడిపాడు రవి. శ్రీనగర్‌కి అరవై మైళ్ళ దూరంలో, లిద్దర్‌లోయలో ఉంది పహల్‌గామ్.

ల్పాగా, లుంగీలా చుట్టి, కింద సన్నంగా మడమని అంటిపెట్టుగునే లాగు. మనిషి నలుపు. చిన్నకళ్లు—రంగురంగుల పళ్ళ వరుస. భార్య కనబడదు. ఎప్పుడన్నా పడవవెనక నిలబడ్డప్పుడే దర్శనం. ఎర్రజుట్టు—చిన్నకళ్ళు, వెడల్పు దవడలు, చదరంగా కనపడే గడ్డం—పైనుండి పాదాలవరకూ, రంగురంగుల గుడ్డలతో కుట్టిన గౌను. ఎరుపు ప్రధానమైన రంగు. చెప్పులకు బరువైన లోలాకులు—చేతులకు వెడల్పైన గాజులు—నవ్వు మొహం. భాషా భావాలూ లేవు. — ఉద్రేకంలేని ప్రాణులు.

ఆ ఉదయం షికారాలో వెడుతుంటే, ఎవరో పేరెట్టి పిల్చారు. పలకరించారు. చూశాడు. ఆ షికారా నిల్చింది. అందులో వ్యక్తి హరికృష్ణ—మాధవి అన్నగారు. గుర్తు పట్టాడు. రండి మా అక్కయ్యని చూద్దాం అన్నాడు. షికారా తిప్పారు. రెండుఫర్లాంగులు వెళ్ళాక వొడ్డున దిగారు. అక్కడ మరో కాలవ మలుపు తిరిగింది. ఆ చిన్నకాలవ మలుపులో వొక పడవ గృహంఉంది. అందులో కెళ్ళారు. అప్పుడే స్నానం చేసి జడల్లుకుంటూ, సోఫాలో అద్దంముందు కూర్చునివుంది మాధవి. పడవవాడితో ఏదో అన్నారు. వాడు టీ, బ్రెడ్ తెచ్చాడు.

"మీరెప్పుడొచ్చారు...?"

"నాలుగైదు రోజులైంది."

"నేనొచ్చి వారమైంది హరి వొచ్చి తీసుకొచ్చాడు. ఎరుగుదురా హరిని"...

అంతమయ్యేటప్పుడు మిగిలే ఏకాంతం, ప్రశాంతం. ఇద్దరిలో ఇంద్రియాలూ గతుల్లుతప్పి దేన్నో వెదుకుతూ, వెదికినదాన్ని పొందగానే నిస్పృహ చెందినట్లు, అలిసి వెనక్కు జారుకుని యథాస్థానాలకి చేరుకున్నట్లు—ఒక్క దీర్ఘమైన శ్వాస. అందమైన అలసట. కమ్మటి చెమ్మట—తృప్తి ప్రకృతిని కప్పుగుని పవ్వళిస్తోంది...... అన్నీ సర్దుకుని దూరంగా కూర్చుంది మాధవి.

"ఇప్పుడన్నా సరిగ్గా కూర్చో" అని చీరమడతలు, మోకాలు అమర్చి దూరంగా వుండి ఆ శిల్పం ముగించాడు. ఎందరో సృష్టికర్తల శరీరాలలో దాగిన శక్తులకు లొంగిన శిల్పం అది. దాని వెనక చరిత్రలో భగ్నహృదయులైన స్త్రీ, యుద్ధంలో ఓడిచచ్చిన చక్రవర్తులు, ఓడలు నడిపిన బానిసలు, భూకంపానికి తట్టుగుని నేలలో పడని వీరులు, ఎన్నెన్నో హృదయాలు పగిలినప్పుడు పటాపంచలైన అణువులు—వాటినుండి కాలవాహినిలో ప్రవహించి అతని చేతుల్లో ఆ ప్లాస్టర్ ముద్దపైకి ఉప్పొంగి కల్పించిన ఆకృతి—సిద్ధంగావుంది. అవతల తలుపు తీస్తే ప్రవాహం వచ్చిపడుతుంది. ఆ తలుపు తీసింది మాధవి.

ఆరు దాటింది. ఫ్లాస్కులో టీ త్రాగాడు—గడ్డిలో వాలి కళ్ళు మూశాడు. సంధ్య విప్పిపారేసిన ఎఱ్ఱబట్ట సరస్సులో తడుపుతున్నారెవరో. తెల్ల మ్రానులు నల్లబడుతున్నాయి. నలుపు శాలువ కప్పుతున్నారు.

"మరి వెడదాం పదండి."

"సమస్య తీరిపోయింది—అడసరేగాని ఏం ఇట్లా వొచ్చావు?"

"మీతో చెప్దామని—అదే. ఆ లైసెన్స్‌పోయింది. నేనే పారేశాను. రేపు ఆరువేలూ కట్టేస్తాను." అన్నాడు రవి.

"అట్టచెప్పు. ఏంటబ్బా సరుకురాదు అనుకుంటున్నా. మలివరుపుగానూను—ఆ బొంబాయి పట్నంపోతే, అంతే. నాకూ వోపాలి అట్లాగెందిలె......డబ్బు కడితే పేచీ ఉండదుగా...... ఏముందిలే—జీతంలో పట్టొచ్చుగా..." అని సముదాయింపు మాటలు గొణిగాడు నరసయ్య.

శెలవుతీసుకొని బైలుదేరాడు. నాకార్లో వెళ్ళమన్నాడు నరసయ్య. కారులో ఇంటికెళ్ళాడు రవిప్రకాశం. ఇంత పొద్దుపోయిందేం అంటూ భార్య కమలమ్మ పలకరించి, లోపలికి తీసికెళ్ళింది. మంచినీళ్ళిచ్చింది!

"ఇదుగో కవరు. ఇందాక వొచ్చింది." అన్నది భార్య. కవరుచింపి చదివాడు. అది స్నేహితుడు వ్రాసింది. చిత్రకళా ప్రదర్శనలో తన "చీరమడతలు" ప్రతిమని ఉత్తమమైందిగా ఎన్ని[illegible], అయినా, ఏకారణంవల్లనో బహుమతి ప్రకటించలేదనీ వ్రాశాడు. ఆశ్చర్యపడ్డాడు రవిప్రకాశం. జేబు రుమాలుకోసం జేబులో చెయ్యిపెట్టాడు. రుమాలుతో రెండు స్టెయిన్‌లెస్‌స్టీల్ మరమేకులుకూడా పైకితీశాడు. ఆనాడు నరసయ్య చూపించిన శాంపిల్ మరమేకులు — గంగాధరం కంపెనీకి తేయించినవి—మరిచిపోయి, తన జేబులో పెట్టు

గున్నవి. వాటిని అరచేతిలో పెట్టిచూస్తున్నాడు. భోజనం ఏర్పాట్లకి లోనికెళ్ళింది భార్య. బహుమానం రాకపోయినా తన శిల్పం ఉత్తమమైందిగా ఎన్నికైనందుకు ఒక్కక్షణం,ఆనం దంతో ఊగిపోయింది అతని మనస్సు. బహుమతి ఎందుకు ప్రకటించలేదో కారణం, ఊహించగలడు తను. తానిక్కడ కంపెనీ వ్యవహారంలో ఏదో నేరంచేశాడనీ, అందుకు చర్య తీసుకుంటున్నారనీ, గంగాధరం తాలూకు మనుషులెవరో ప్రచారం చేసివుండాలి. ఆ ప్రచారం, చిత్రకళా ప్రదర్శన జడ్జీలకికూడా తెలిసివుండాలి. అందుకని వారు తమ నిర్ణయం ప్రకారం, బహుమానం ఇవ్వక, నిలిపివేసివుండాలి. అంతేనా మనుషులు! కళారంగంలోకూడా ఇంతటి నిజాయితీఏనా?

అయినా, విచారంలేదు. కారుణ్యంలో వొక ఆనందం వుంది. ఆనాడు ఆ శిఖరాలనడుమ, ఆ చెట్లమధ్య, ఆనీడల్లో ఆ సరస్సులో దర్శించిన అనుభూతి, ప్రతిమ కూర్చడంలో ఆవహించిన ఆనందం వొక్క కన్నీటిబిందువుగా జారి, చేతిలో మరమేకుల్ని తడిపింది — కన్నీటికి తడిసి తుప్పుపట్టని మరమేకులు!

సమాప్తం